విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12,జనవరి 2024

రాష్ట్రాభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

▶▶నేడు-నేడుతో విద్యాభివృద్ధికి కృషి చేసాం
▶▶మోసకారి బాబును నమ్మొద్దు
▶▶రాష్ట్ర మంత్రి పెదిరెడ్డి రామచంద్రరెడ్డి

విశాలాంధ్ర-లేపాక్షి : అధికారంలోకి రాగానే పేద ప్రజల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ముఖ్య లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను పేదలకు అందించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశం కల్పించడమే కాకుండా వారిని అభివృద్ధి చేసిన ఘనత పేదల ప్రభుత్వం జగనన్నతోనే సాధ్యమని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కోడిపల్లి, చోళసముద్రం, బిసలమానేపల్లి, నాయనిపల్లి, కల్లూరు, కొండూరు గ్రామాలలో జరిగిన పల్లెబాట కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన మమేకమై పలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పలు సభల్లో మంత్రి మాట్లాడుతు గతంలో లేని విధంగా మహిళలకే అధిక సీట్లు ఇచ్చి చట్ట సభల్లో అవకాశం కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించామన్నారు. విద్యాబుద్ధులు అందించాల్సిన చంద్రబాబు ప్రభుత్వం కూలిపోయే భవనాలలో విద్యార్థులకు విద్యను దూరం చేస్తే జగనన్న అధికారం చేపట్టిన వెంటనే నాడు-నేడు నిధులతో పాఠశాల భవనాలను కార్పోరేట్ భవనాలకుధీటుగా నిర్మించినట్టు తెలిపారు. విద్యనభ్యసించే విద్యార్థుల తల్లికి అమ్మ ఒడి పథకాన్ని అందించి ఆ కుటుంబాలలో పెద్ద ఉన్నమాట ఏ తల్లిని అడిగినా చెబుతారన్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి దీపికమ్మ, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మలను ప్రతి ఒక్కరు ఆదరించి మహిళా రాజకీయానికి మీ ప్రాంతంలో అవకాశం కల్పిస్తే స్థానికంగా వుంటు ప్రతి గడపకు వారు వస్తారని, వచ్చే . ఎన్నికల్లో వారి విజయానికి కృషి చేయాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో బాలక్రిష్ణను ఇంటికి పంపిస్తాం

-ఆంధ్రప్రదేశ్ ఆగ్రోస్ చైర్మన్ నవీనిశ్చల్ వెల్లడి... ఎన్నికలప్పుడు ఆర్భాటాలు చేస్తు హిందూపురం ప్రజల ఓట్లతో అధికారం రాగానే వారి వైపు చూడని ఎమ్మెల్యే బాలక్రిష్ణను వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపుతామని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ నవీన్నిశ్చల్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గత ఎన్నికల్లో రెండు సార్లు పురం నుండి ఎమ్మెల్యే బాలక్రిష్ణ గెలిచిన వైఎస్సార్సీపీ అభ్యర్థులపై పెద్ద మెజార్టితో గెలవలేదని వైఎస్సార్సీపి కంటే 5 శాతం ఓట్లు ఎక్కువ వచ్చాయని గుర్తు చేసారు. ఏడాదికి ఒకసారి వచ్చే మేకప్ బాలక్రిష్ణ కావాలో ప్రజలకు అందుబాటులో ఉండే వైసిపి నాయకులు కావాలో ప్రజల ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వైఎస్ఆర్సిపి నాయకులు మధుమతి రెడ్డి, లేపాక్షి ఎంపీపీ వెంకటరత్నమ్మ, జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లో అంజన్ రెడ్డి, నీలావతి, సర్పంచులు అశ్వత్ నారాయణ, మంజునాథ్, నాగేంద్ర, వసుంధర, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, కన్వీనర్ నారాయణస్వామి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి, కాంట్రాక్టర్ నారాయణస్వామి ఎంపిటిసిలు భాగ్యమ్మ అశ్వత్థప్ప వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏవిఆర్ స్కూల్ ని సీజ్ చేయాలి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే ఏవిఆర్ ప్రైవేట్ స్కూల్ ముందస్తు అడ్మిషన్లు చేయడాని విద్యార్థి యువజన సంఘాలుగా ఖండిస్తున్నామని ఏఐవైఎష్ తాలుకా కార్యదర్శి కొట్రేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బంగి శివలు పేర్కొన్నారు. గురువారం అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఏవిఆర్ స్కూల్ బస్సు టైరుగాలి పీకి కర పత్రాలను కాల్చి అడ్మిషన్లు నిర్వహించకూడదని నిరసన తెలియజేశారు. అనంతరం ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి కోట్రేష్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ఇప్పటి నుంచి ఏవిఆర్ స్కూల్ అడ్మిషన్లకు ముందస్తుగా ఘనంగా ప్రచారం నిర్వహించుకుంటున్నారన్నారు. ఇదేంటని విద్యార్థి సంఘాలు అడిగితే వాళ్ళు ఏం చేసుకోలేరు లే అనే రీతిలో ఏవిఆర్ స్కూల్ హెచ్ఎం మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు.రాయదుర్గం పట్టణంలో ఉన్నటువంటి ఏవిఆర్ స్కూలు కొన్ని రోజులుగా ఏవిఆర్ స్కూల్ 10 మంది స్టాఫ్,బస్సుతో పాటు మొత్తం పట్టణం చుట్టూ తిరుగుతూ ప్రచారం నిర్వహించుకుంటూ తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పిల్లల వివరాలను సేకరిస్తూ అడ్మిషన్లు కోసమై ప్రతి ఇల్లు తిరుగుతున్నారన్నారు.రాష్ట్రంలో ఎక్కడ కూడా ముందస్తు అడ్మిషన్లు నిర్వహించడం లేదని,మీకు విద్యాశాఖ అధికారులు అడ్మిషన్లు చేసుకోమని ఏమైనా చెప్పారా, మీకు డీఈవో ఉత్తర్వులు ఏమైనా ఉన్నాయా లేదా, కలెక్టర్ ఏమైనా అనుమతులు ఇచ్చారా అని అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారన్నారు. విద్యా ప్రమాణా లను ఉల్లంఘించిన ఏవిఆర్ స్కూల్ పై తగిన జరిమానా విధించాలని విద్యార్థి యువజన సంఘాలుగా డిమాండ్ చేశారు. లేని పక్షం లో స్కూల్ ఎదుట ఆందోళన చేపడుతా మని విద్యాశాఖ అధికారులకు హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్, ఈశ్వర్, వెంకీ, సూరి,ఏఐవైఎఫ్ నాయకులు యోగేంద్ర,సునీల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా సుధాకర్

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తాటిచెర్ల సుధాకర్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజ కవర్గ ఇన్చార్జ్ రామానాయుడు చేతుల మీదుగా గురువారం నూతనంగా ఎన్నికైన సుధాకర్ నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు తనను పట్టణ అధ్యక్షులుగా ఎంపిక చేసిన జిల్లా మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు పురస్కారాలు

జిల్లా ఎస్పీ చేతుల మీదుగా 74 మందికి ప్రశంసా పత్రాలు అందజేత

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రజల మాన,ధన, ప్రాణాలను రక్షించడంలో గత నెల ఉత్తమ సేవలు అందించిన జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందిని ,గ్రామ మహిళా పోలీసులను ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభినందిస్తూ గురువారం ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలు పోగొట్టు కున్న సొత్తును రికవరీ చేసి దొంగలను అరెస్టు చేయడంతో పాటు జవాబుదా రీగా సదరు సొమ్మును బాధిత ప్రజలకు అందజేయడం అనంతపురంలో గత నెల జరిగిన భారీ చోరీ కేసును ఛేదించి రూ.46.55 లక్షలు రికవరీ చేయ డంతో పాటు నలుగుర్ని అరెస్టు చేయడం... సిసిటిఎన్ఎస్ లో ప్రాపర్ గా వివరాలు అప్ డేట్ చేయడం...సుమారు 80 కేసుల్లో నిందితుడైన అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేయడం...ఫ్యాక్షన్ గ్రామాల్లో తరుచూ సందర్శించి ముందస్తు చర్యలతో ప్రశాంతత కొనసాగించడం. ఇలా వివిధ రకాల విధులలో ఉత్తమ సేవలు అందించిన 74 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో అదనపుఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, హనుమంతు (ఏ.ఆర్),డీఎస్పీలు ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు, సి.ఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

19 నుండి కులగణన సర్వే

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం :జిల్లాలో ఈనెల 19వ తేదీ నుంచి కులగణన సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈల 19వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జిల్లాలో కులగణన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.కులగణన సర్వేలో వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి సర్వే చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

క్రీడాకారులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండలంలోని మదేనహల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు అఖిలభారత క్రీడా పోటీలకు ఎంపిక కావడం చాలా అరుదైన గౌరవం ఇందులో భాగంగా క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థినులకు మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ కాల్వ శ్రీనివాసులు వీరికి 16 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆర్థిక సహాయం చేయడంతో మాజీ మంత్రికి వారు ధన్యవాదములు తెలిపారు. అలాగే ఈ విద్యార్థులకు నాగలి రాజన్న ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గురువారం సాయంత్రం ఈ విద్యార్థినులు న్యూఢిల్లీకి ప్రయాణం చేయనున్నట్లు వారు తెలిపారు.

ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల అక్రమ వాడకంపై విజిలెన్సు అధికారుల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల అక్రమ వాడకంపై అనంతపురము ప్రాంతీయ నిఘా,అమలు అధికారి ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు క్రింద విజిలెన్సు అధికారులు మూడు వేర్వేరు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇంటికి వాడవలసిన గ్యాస్ సిలిండర్లు అక్రమంగా చిన్న గ్యాస్ సిలిండర్లు రీ-ఫిల్లింగ్ చేయుటకు మరియు వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం, చట్ట విరుద్ధముగా వ్యాపారం చేయడం గుర్తించారు. వెంటనే తనిఖీ అధికారులు, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించినందుకు మొత్తం 8 డొమెస్టిక్ సిలిండర్లను జప్తు చేసి సీఎస్డీటీ జ్యోతికి అప్పగించి, హెూటల్/షాపు యజమానులపై కేసులు నమోదు చేయించారు. రాప్తాడులోకి ఎం.జగన్నాథ్ కు చెందిన నితీష్ హెూటల్లో మూడు డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్‌లు, పి.చంద్ర శేఖర్ రెడ్డికి చెందిన బస్టాండుకు ఎదురుగా ఉన్న లక్ష్మీగణపతి హెూటల్లో రెండు డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్‌లు, అనంతపురంలోని విద్యుత్ నగర్ సర్కిల్లో ఉన్న పి. బ్రహ్మానంద రెడ్డికి చెందిన శ్రీ గణేష్ గ్యాస్ స్టవ్ సేల్స్ ,సర్వీస్ షాపులో మూడు డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్లు, రీఫిల్లింగ్ పిన్ ను స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో ఎస్ఐ లు జి. జయపాల్ రెడ్డి, పి. శేషగిరి, ఏఓ ఫణీంద్రనాథ్ రెడ్డి, ఏఈఈ వాసు ప్రకాష్, రవీంద్రనాథ్, అనంతపురం 48వ సచివాలయం వీఆర్ఓ సి. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ నమ్మకద్రోహి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: 2019 ఎన్నికల ముందు అంగన్వాడీ కార్యకర్తలకు, హెల్పర్లకు తెలంగాణలో కంటే అదనంగా ఇస్తానని నమ్మించి నమ్మక ద్రోహం చేశాడని అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు అన్నారు. గురువారం మండల కేంద్రమైన బొమ్మనహాళ్ తహశీల్దార్ కార్యాలయం ముందు 31వ రోజు సమ్మెలో భాగంగా ఆందోళన చేశారు. జగన్మోహన్రెడ్డి గెలిచిన తర్వాత నమ్మకు ద్రోహం చేశాడని విమర్శించారు. ఈ ఈ అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పార్వతి కార్యదర్శి లావణ్య అంగనవాడి కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలలో సమర్థవంతంగా పని చేద్దాం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని విభాగాలు కలిసి సమర్థవంతంగా పని చేద్దామని జిల్లా ఎస్పీ శ్రీ కేకేఎన్ అన్బురాజన్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు, సెబ్, ఎక్సైజ్, ఆర్టీఏ, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రాబోవు ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికా బద్ధంగా అన్నిరకాల ముందస్తు చర్యలు చేపడదామన్నారు.స్టాటిక్ చెక్ పోస్టులు,డైనమిక్ చెక్ పోస్టులలో సమన్వయంతో పని చేద్దామన్నారు. బెల్టు దుకాణాలు జిల్లాలో ఉండకూడదు. అక్రమంగా నగదు, బంగారు ఆభరణాల తరలింపు జరుగకూడదన్నారు. ఎన్ డి పి ఎల్ , డీపీఎల్ నిబంధనల ప్రకారం సీజ్ చేయాలి. ఉన్నది ఉన్నట్లు సీజ్ చేసి వేగవంతంగా డిస్పోజల్ చేయాలి. కేసు నమోదు, నిందితుల అరెస్టు అంతా చట్టపరంగా జరగాలి. తరలింపుదారులతో పాటు మూలమైన కింగ్ పిన్ లను కూడా వదలొద్దన్నారు. ఎఫ్ జె వాష్, ఐ.డి లిక్కర్, గంజాయి సీజ్ చేయండి. పి.డి యాక్టుకు అర్హులైన వారిని ఐడెంటిఫై చేయాలన్నారు. నగదు సీజ్ , ఆ తర్వాత ప్రక్రియ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అక్రమంగా ఇసుక, మట్టి ఏవి అనుమతించొద్దు. అటవీశాఖ పరిధిలోని మెటీరియల్ కూడా అక్రమంగా రవాణా జరుగరాదన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, హనుమంతు (ఏ.ఆర్),డిటిసి,ఎక్సైజ్ సూపరింటెండెంట్,రీజినల్ విజిలెన్స్ ఆఫీసర్ మునిరామయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, అటవీశాఖ అధికారి మరియు డీఎస్పీలు ఆంథోనప్ప, బి.శ్రీనివాసులు,సి.ఎం గంగయ్య,యు.నరసింగప్ప,జి.ప్రసా దరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజా, ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి శంకర్, లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని సి.ఐ లు, ఎస్సైలు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న తోడు ప్రారంభం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద.. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, చిరు వ్యాపారులు ఒక్కొక్కరికి రూ.10,000 అంతకు పైగా రుణాలు.. 3,95,000 మంది చిరు వ్యాపారులకువడ్డీలేని రూ.417.94 కోట్ల కొత్త రుణాలు, మొత్తం 16,73,576 మంది లబ్ధిదారుల్లో ఈ విడత చెల్లించాల్సిన 5.81 లక్షల మంది లబ్ధిదారులకు రూ.13.64 కోట్ల వడ్డీ రీయింబర్స్‌మెంట్‌తో కలిపి మొత్తం రూ.431.58 కోట్లను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, రాష్ట్ర నాటక అకాడమీ చైర్ పర్సన్ సిహెచ్. ప్రమీల, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, నగర పాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, జిల్లా మైనారిటీ చైర్ పర్సన్ సైఫుల్ల, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ ఫయాజ్, డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఎల్డిఎం సత్యరాజ్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా 8వ విడత జగనన్న తోడు పథకం కింద మొత్తం 18,598 మంది లబ్ధిదారులకు 19 కోట్ల 67 లక్షల 81 వేల రూపాయల రుణాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అందులో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 12,309 మంది లబ్ధిదారులకు రూ.13.02 కోట్లు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 6,289 మంది లబ్ధిదారులకు 6.65 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ విడత చెల్లించాల్సిన 22,803 మంది లబ్ధిదారులకు రూ.59.45 లక్షల వడ్డీ రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేశామన్నారు. అందులో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి 14,978 మంది లబ్ధిదారులకు రూ.39.05 లక్షలు, పట్టణ ప్రాంతాలకు సంబంధించి 7,825 మంది లబ్ధిదారులకు రూ.20.40 లక్షల వడ్డీ రీయింబర్స్‌మెంట్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న తోడు పథకం కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు అందరు అన్ని విధాల అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని, ప్రతి నెలలో మూడు, నాలుగు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని తెలిపారు.

అభివృద్ధి అంటే టీడీపీ

విశాలాంధ్ర-పామిడి: ప్రస్తుతం వైస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అమలు చేసిన పథకాలే అని, అవి కూడా పూర్తి స్థాయిలో వైసిపి అమలు చేయలేదన్నారు. గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ళ జీవనంద రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం వైస్సార్సీపీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిదన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఉద్యోగుల జీతల పెంపు, పీఆర్సి అమలు కాలేదన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామని నిరుద్యోగులను మోసం చేసారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇవ్వని హామీలను అంటే ఆటో వాళ్ళకి వైస్సార్ వాహనామిత్ర ఈ పథకం తో ఆటో వాళ్ళకి ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఎందుకంటే గతంలో ఆటో వాళ్ళకి లైఫ్ ఇన్సూరెన్స్ 350ఉండేదని కానీ ఇప్పుడు అది 750 రూపాయలు పెంచారాని దాని వల్ల ఆటో వాళ్ళకి ఈ పథకం తో ఉపయోగం లేదని అన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి విద్యార్థి కి స్కాలర్ ఆందేదని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసారన్నారు. రైతుల కు క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చేవరని,ఇప్పుడు ప్రస్తుతం ఉన్న వైస్సార్సీపీ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిదన్నారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించడంలో జగన్ మోహన్ రెడ్డి మాట తప్పరన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నప్పుడు నియోజకవర్గం అభివృద్ధి కి నిధులు విడుదల చేసారని కానీ ఇప్పుడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే అంటే ఎవరో కూడా ప్రజలకు తెలియడం లేదని కేవలం ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ లో ఉండి బట్టన్ నొక్కడం వలన ప్రజలకు ఒరిగింది ఏమి లేదన్నారు. గతంలో ఓటు బ్యాంకు వైస్సార్సీపీ కి 45 శాతం ఉండేదని ఇప్పుడు కేవలం 25 శాతనికి పడిపోయింది అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి పార్టీలు అధికారం లోకి వస్తాయాన్నారు.

సమావేశానికి వీఆర్వో డుమ్మ...

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గం లో ఓటర్ల జాబితా కి సంబంధించి గురువారం ఉరవకొండ తాహసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి వీఆర్వో రాకపోవడం పట్ల కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తప్పు పట్టారు.వీఆర్వో సమావేశానికి వస్తే తమ అభ్యంతరాలను తెలియజే యడానికి అవకాశం ఉంటుందన్నారు. టిడిపి పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ ఫారం 6కి సంబంధించి అనేక దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని తిరస్కరణకు గురైన జాబితా ఇవ్వాలని పలుసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదన్నారు.వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన నాయకులు మాట్లాడుతూ ఇప్పటికీ అనేక చోట్ల డబుల్ ఎంట్రీ ఓటర్లు నమోదు అయ్యి ఉన్నారని అలాంటి వాటిని పై పూర్తిస్థాయి పరిశీలన చేయాలన్నారు.ఉరవకొండ తాసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుగుణంగా ఎక్కడ వివాదాలకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పారదర్శకంగా జాబితా తయారు చేయడానికి అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. ఎక్కడ కూడా పొరపాట్లకు తావివ్వకుండా తప్పులు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండే విధంగా నిర్ణీత గడువులోగా జాబితా సిద్ధం చేయడానికి అన్ని చర్యలు కూడా చేపట్టామని తెలిపారు. బిఎల్వోలు కూడా పారదర్శకంగా పనిచేయాలని తెలిపామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అభ్యంతరాలు, సలహా లు,సూచనలు కూడా తప్పకుండా పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన తాసిల్దార్లు ఎన్నికల నిర్వహణ అధికారులు. వైఎస్ఆర్సిపి,టిడిపి, కాంగ్రెస్,సీపీఎం జనసేన,బిజెపి పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

అనంత జిజి హెచ్ లో శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : నూతన అనస్థీయా పద్ధతిలో అనంత జిజి హెచ్ లో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ సరోజన ఆస్పత్రి సూపరిడెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాలు గల వెంకటేష్ నాయక్ 10 రోజుల క్రిందట తన పనులు చేయుచున్న తోటలో చెట్టు కొమ్మలు నరుకుతూ పొరపాటున ఎలక్ట్రిక్ వైర్లు తా కి ఎలక్ట్రిక్ షాక్ గురి అయ్యి చెట్టు పైనుంచి క్రిందికి పడడం జరిగినది క్రింద పడిన తరువాత ఆయాసం మెడ నొప్పితో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ అనంతపూర్ లో అడ్మిట్ అవ్వడం జరిగిందన్నారు. సిటీ చెస్ట్, సిటీ స్పైన్,సిటి కడుపు పరీక్షలు చేయగా పేషంట్ కి సిటీ లో సర్వికల్ స్పైన్ (సర్వికల్ స్పైన్ ఫ్రాక్చర్) కుడి వైపు నూ, మోతోరాక్స్, ఫ్లూరల్ ఎఫ్యూషన్ గుర్తించడం జరిగినది ఆయన పేర్కొన్నారు. కుడి వైపు ఇంటర్ కోస్టల్ డ్రైయిన్, ట్యూబ్ జి సి టీ న్యూమో తోరాక్స్ కోసం అమర్చడం జరిగింది అని తెలిపారు. పై సమస్య సంబంధిత వైద్యం ఇవ్వడం జరిగిన రెండు రోజుల తర్వాత పేషంట్ విపరీతమైన కడుపు నొప్పికి గురి అయ్యాడు. అనంతరం సిటీ అబ్డమెన్ చేసి తర్వాత హాలో విస్కాస్ పెరఫొరేషన్ (పేగు రంధ్రం) పడినట్టు గుర్తించడం జరిగిందన్నారు. పేషంట్ ఎమర్జెన్సీ లాప్రోటమి కొరకు ఆపరేషన్ థియేటర్‌కు తరలించడం జరిగింది. ఈ పేషంట్ కి సాధారణంగా పెద్ద మత్తు (జనరల్ అనేస్తేసినా) ఇవ్వటం ప్రాణాపాయంతో కూడినది. నడుములో సూది పేషంట్‌కి కుడి చేయి కుడికాలు వీక్నెస్ కారణంగా వెన్నుపూసలో సూది ప్రాణాంతకం అయినది,సరికొత్త పద్ధతి ద్వారా కాంబినేడ్ సెలయక్ ప్లెకస్, ఇంటర్ కోస్టల్, ట్రాన్స్ వెర్సస్ అబడోమెన్ ప్లెయిన్ బ్లాక్స్ ఇవ్వడం జరిగిందన్నారు.పేషంట్‌కి మత్తు ఇచ్చి విజయవంతంగా నిర్వహించడం జరిగింది అని తెలిపారు.ఆపరేషన్ అప్పుడు తర్వాత ఎటువంటి దుష్ఫలితాలు లేవు. పేషంట్ డిస్చార్జ్ కి సిద్ధంగా ఉన్నారు అని పేర్కొన్నారు. డిసెంబర్ 30 అడ్మిట్ అయిన రోగికి జనవరి 5న శస్త్ర చికిత్స చేయడం జరిగింది అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లో జరిగినచో దాదాపు 6 లక్షల వరకు ఖర్చు అయ్యేదన్నారు. జనరల్ సర్జరీ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి అండ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ రామస్వామి నాయక్, బృందము మరియు అనేస్తేసియన్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి అండ్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ నవీన్ బృందము కలిసి ఆపరేషన్ ను విజయవంతంగా అవ్వడం ఆనందంగా ఉందని అని పేర్కొన్నారు.

బడుగుల గొంతుక విశాలాంధ్ర

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: పేదల పక్షపాతిగా, బడుగుల గొంతుకుగా ముందుకు సాగుతూ పోతున్న విశాలాంధ్ర దినపత్రిక దినదిన అభివృద్ధి చెందాలని పలువురు అధికారులు నాయకులు ఆకాంక్షించారు 2024 విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో జరిగింది ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దినపత్రికలు ఎన్నో వస్తున్నాయి మరెన్నో మూసి వేయబడుతున్నాయని అయితే స్వాతంత్రానికి పూర్వం తర్వాత కూడా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాన్ని ప్రజలకు చేరవేయడంలో విశాలాంధ్ర తనదైన శైలిలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో విశాలాంధ్ర సీనియర్ జర్నలిస్ట్ తిప్పేస్వామి,, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్,అశ్వర్థ, మండల కార్యదర్శి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బొట్టు ఎర్రిస్వామి,కుందుర్పి తహసిల్దార్,కళ్యాణదుర్గం డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, బ్రహ్మసముద్రం డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో రెండు ఎద్దులు మృతి

రైతుకు పరిహారం ఇవ్వాలి...సీపీఐ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండల కేంద్ర సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బండయ్య అనే వ్యక్తికి చెందిన రెండు ఎద్దులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాయి. అనంతపురం నుంచి బళ్లారికి వెళుతున్న బొలెరో వాహనం ఎద్దుల బండిని ఢీకొనడంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందగా బండి పై పొలానికి వెళ్తున్న రైతు కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటనా స్థలాన్ని సిపిఐ పార్టీ నాయకులు చెన్నారాయుడు పరిశీలించారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న బండయ్యకు రెండు ఎద్దులు మరియు బండి తీవ్రమైన నష్టాన్ని కలిగించాయని దాదాపు రెండు లక్షల విలువైన ఎద్దులు, బండి దెబ్బతిన్నాయని ఈ సంఘటనపై విచారణ చేసి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. బొలెరో వాహనం డ్రైవర్ తప్పుతాగడం వల్లఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.

నేషనల్ యూత్ ఫెస్టివల్ కు ఎంపికైన మాస్టర్ మైండ్ డిగ్రీ విద్యార్థి

విశాలాంధ్ర - జె ఎన్ టి యుఏ: నేషనల్ యూత్ ఫెస్టివల్‌కు మాస్టర్ మైండ్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న కె, మహేంద్ర ధోని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రతుష్, కర స్పాండెంట్ .వి బసవయ్య తెలిపారు. జనవరి 12 న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మహరాష్ట్రలోని నాసిక్ లో 27 న నేషనల్ యూత్ ఫెస్టివల్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోది పాల్గొని సందేశాన్ని ఇవ్వనున్నారు. ఎంపికైన విద్యార్థి ధోనిని అనంతపురం శాఖ ప్రోగ్రాం ఇన్చార్జ్ జి.శ్రీనివాసులు , డిస్ట్రిక్ యూత్ అడ్వైజరి కమిటి భరత , సుంకర రమేష్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి :విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న యాడికి ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. గురువారం అనంతపురంలో ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విధి నిర్వహణలో నేను చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి ప్రశంసా పత్రాన్ని ఎస్పీ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పుట్లూరు : నూతన విశాలాంధ్ర క్యాలెండర్ ను శింగనమల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బందారు శ్రావణిశ్రీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు, అధికారులకు, నాయకులకు వారధిగా విశాలాంధ్ర పత్రిక పనిచేస్తుందని గత 71 సంవత్సరాలుగా ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తి చూపుతూ ప్రజా సమస్యలతో పోరాడుతూ ముందుకు సాగుతుందని విశాలాంధ్ర పత్రికకు, పాఠకులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. విశాలాంధ్ర విలేఖరి రవికుమార్, బాబు, బ్రహ్మయ్య, మోహన్, నాగమల్లేసు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ జోరుగా ప్రచారం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం :దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని ఆ పార్టీ అభ్యర్థులను రాబోయే ఎన్నికల్లో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిసిసి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి యాదవ్ పిలుపునిచ్చారు.గురువారం బ్రహ్మసముద్రం మండల కేంద్రం, తిప్పయ్యదొడ్డి, ఎర్రప్పదొడ్డి,యర్రకొండాపురం గ్రామాలలో ఇంటింటా కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2024 ఎన్నికల్లో రఘువీరారెడ్డి గారిని గెలిపించుకోవడం ద్వారా నియోజకవర్గానికి జరిగే లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో శెట్టూరు మండల కన్వీనర్ చింతర్లపల్లి మల్లయ్య, కంబదూరు మండల కన్వీనర్ ఈరన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి కరీం సాబ్, డిసిసి కార్యదర్శులు బలరాం, చిన్నంపల్లి భాస్కర్ రాజు, ఈశ్వర్ ప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12,జనవరి 2024

అంగన్వాడీలు మట్టిని తింటూ నిరసన

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ లోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్ సమస్యల పరిష్కరించాలని వినూత్న రీతిలో మట్టిని తింటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చకుండా మొద్దు నిద్రలో ఉన్నారు. ఇప్పటికైనా మా సమస్యల పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.గురువారం కూడా ఇలానే మట్టిని తింటూ మేము మా సమస్యల పరిష్కరించేంత వరకు కూడా పోరాడుతామని అన్నారు. పెనుకొండకు వచ్చిన శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పట్టించుకోకుండా ఇల్లు ఇల్లు తిరుగుతూ ప్రచారం చేస్తున్నారన్నారు. మా ఇంటికి ప్రచారానికి వస్తే ఆమె ఇచ్చిన చీర ఆమెకి పసుపు కుంకుమగా ఇచ్చి తరిమి కొడతామని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా కూడా ఈసమ్మె కొనసాగిస్తూనే ఉంటామనీ తెలిపారు.

రైతులకు పట్టాలు మంజూరు చేయాలని మంత్రికి వినతి

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి కోగిర పొలం సర్వే నంబర్ 669లో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలు కంది కొర్రలు జొన్నలు ఆముదం పల్సర్ పంటలు సాగు చేసుకుంటున్నారు . అధికారులు దృష్టికి ఎన్నిమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి కేసి ఉష శ్రీ చరణ్ పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త మండలంలో పర్యటనలో భాగంగా కోగిర ప్రవేశించగానే కోగిర షాపురం కంబాలపల్లి బీదానపల్లి బోక్షంపల్లి దళిత గిరిజన బలహీనవర్గాలు భూమిలేనినిరుపేదలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం భూ సాధన కమిటీ అధ్యక్షులు అనిత గారి ఆధ్వర్యంలో శిశు సంక్షేమ శాఖ మంత్రి కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు వారి సందర్భంగా మాట్లాడుతూ భూమిని అసెస్మెంట్ చేసి పట్టాల మందారం మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలి ఆమెని కోరగా అధికారులతో విచారణ చేయించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు, పెనుగొండ నియోజకవర్గం సమన్వయకర్త ఆయా గ్రామ ప్రజలతో రోడ్ షోలో అభివాదం చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం క్యాలెండర్ను సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆవిష్కరించారు. గురువారం గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయంలోసిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చేనేత పరిశ్రమను చేనేత కార్మికులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు 1000 కోట్ల రూపాయలు కేటాయించి చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు. చేనేత కార్మిక సంఘం కార్యదర్శి జిల్లా నాయకులు వెంకట నారాయణ, వెంకటస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాధర పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం : 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు అందరూ కూడా ఓటు హక్కును తప్పనిసరిగా పొందాలని, ఓటు హక్కు మీ జన్మ హక్కు అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ ఎన్నికల అధికారులు ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని బిఎల్వోలు సంబంధిత అధికారులు ఓటు ప్రక్రియ దిశలో నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే సంక్రాంతి పండుగకు వచ్చు మీ కుటుంబంలోని కుమారులు, కుమార్తెలు, ఉద్యోగరీత్యా వేరే చోట ఉన్నవారు తమ తమ ఇళ్లకు వస్తారని, ఈ పండుగను దృష్టిలో ఉంచుకొని 18 సంవత్సరాలు నిండిన వారందరూ కూడా తప్పనిసరిగా ఓటు హక్కును పొంది,నమోదు చేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిదని, ఓటు హక్కు సద్వినియోగంతోనే మన రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపే అవకాశం ఉందని తెలిపారు. ఓటు లేని వారు ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలని, చేర్పులు, తొలగింపులు, బదిలీలు లాంటివి బిఎల్ఓ ల వద్ద, తాసిల్దార్ కార్యాలయం వద్ద ఫారం-7,8 లలో భర్తీ చేసి తమ ఓటు హక్కును పదిలంగా ఉంచుకోవాలని తెలిపారు. మీ ఓటు విషయములో ఏదేని తప్పులు గాని, పొరపాట్లు కానీ జరిగి ఉన్నయెడల తాసిల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. కావున ఈ ఓటు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, ఎన్నికల్లో తమ ఓటును వేయాలని తెలిపారు.

అయోధ్య రాముని అచ్చింతలు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో గత కొన్ని రోజులుగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని యొక్క అక్షింతల యొక్క పంపిణీ కార్యక్రమం ఇంటింటా విజయవంతంగా పంపిణీ చేస్తున్నారు.ఇందులో భాగంగా గురు వారం బిజెపి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలోని యాదవ వీధిలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పులిచెర్ల వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ అఖండ కార్యవాహ అన్నం అరవింద మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో రాములవారి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అక్షితలను ప్రజలందరూ కూడా తలపై వేసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రాప్తాటి రాము దూలప్ప కృష్ణ వెంగముని బోడగల గిరిధర్ బొల్లినేని నారాయణ, నాగరాజు, నిరంజన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 131 వ కలాభిషేకం

విశాలాంధ్ర-ధర్మవరం: సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడంలో భాగంగా మరుగున పడుతున్న కళలను ప్రోత్సహించడంతోపాటు,కళాకారులను గుర్తించేందుకు గత కొంతకాలంగా తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కళాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం పట్టణంలోని శిరిడి సాయి బాబా గుడి సమీపంలో తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 131వ కళాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రంగస్థల నటులైన అప్రాచెర్వు వీరనారాయణప్ప, వీధినాటకాల కళాకారుడు గంటాపురం జాలాప్ప తదితరులు నాటి అనుభవాలు, నేడు నాటకరంగం పరిస్థితులను చర్చించి, సంగీత దర్శకులు ఎ.వి.రమణగారి సంగీతంలో పద్యాలాపన చేయించి ప్రశంసా పత్రం, మెమెంటోలతో ఘనంగా సత్కరించామని,తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అంజనప్ప, కళాభిషేకం డైరెక్టర్ పెద్దరికం సాయి,కన్వీనర్ బి.టెక్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు, శ్రీరాములు, నబీ రసూల్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

రథోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్ వద్ద గల సుబ్రహ్మ ణ్యేశ్వరనాగుల కట్ట ఆలయంలో ఈనెల 16వ తేదీ మంగళవారం రెండవ షష్టి రోజున విశేష పూజలు,నూతన రథమునందు వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల రథోత్సవము కూడా నిర్వహిస్తున్నట్లు అర్చకులు వై. విజయకుమార్ శర్మ, సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవత భక్తాదులు పేర్కొన్నారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు పాలాభిషేకం ,తదు పరి వెండి కవచ సమర్పణ, అనంతరం ఉత్సవ మూర్తులను నూతన నూతన రథమునందు వేంచేపు చేసి, పట్టణ పురవీధులలో ఊరేగించబడునని తెలిపారు. దేవాలయ సన్నిధి ప్రవేశము,మహా నివేదన,అష్టావధాన సేవ ,మహా మంగళ హారతి ,తీర్థ ప్రసాదాల కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని చెప్పారు. చివరిగా వందలాది మందికి అన్నదానన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. స్వామివారి రథము ఊరేగింపు ఆలయము,జట్కా స్టాండ్, అంజుమాన్ సర్కిల్, తేరు బజారు వరకు నిర్వహిస్తామని తెలిపారు. భక్తాదురు ఈ సుబ్రహ్మ ణ్య షష్టి పూజకు రథోత్సవ వేడుకలకు అత్యధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని విజయవం తం చేయాలని ఆలయ అర్చకులు, ఆలయ భక్తాదులు కోరారు.

అలరించిన విద్యార్థుల క్రీడా విన్యాసాలు



విశాలాంధ్ర-పుట్టపర్తి: సత్యసాయి విద్యార్థులు ప్రతిభతో ప్రదర్శించిన క్రీడా విన్యాసాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. గురువారం హిల్ వ్యూ స్టేడియంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు వివిధ క్రీడ విన్యాసాలు ప్రదర్శించారు. మోటార్ సైకిల్ పై విన్యాసాలు, అగ్నిలో నుంచి బైకుల జంపింగ్, కత్తి సాము,కర్ర సాము,జిమ్నాస్టిక్స్, బంగ్రా నృత్యాలు, ప్రేక్షకులను అల్లరించాయి.సాయంత్రం నాలుగు గంటలకు చిన్నారుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, సభ్యులు చక్రవర్తి ఈ ఆటల విన్యాసాలను ప్రారంభించారు. ఈ విన్యాసాలు అనంతపురం, బృందావన్, ముద్దునహళ్లి, బెంగళూరు, వైట్ ఫీల్డ్, పుట్టపర్తి, సత్య సాయి క్యాంపస్ విద్యార్థులు పాల్గొన్నారు.ప్రకృతి అందాల నడుమ ఈ నృత్య విన్యాసాలను పుట్టపర్తి పరిసర గ్రామాల నుంచి వేలాది మంది ప్రజలు సత్యసాయి భక్తులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, సిఐలు కొండారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ కోటలో రసవత్తర రాజకీయం

ఇద్దరూ ఒకే సామాజిక వర్గం మహిళలే

సవిత | ఉషశ్రీ

విశాలాంధ్ర-పెనుకొండ: ఉమ్మడి అనంతపురం జిల్లాలో పెనుకొండ నియోజకవర్గం 1955 సంవత్సరంలో ఏర్పడింది.అప్పటినుండి ఇప్పటివరకు 16సార్లు ఎన్నికలు జరిగాయి. కానీ 2024 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో పెనుకొండ నియోజకవర్గంలో రసవత్తవనమైన పోటీ నెలకొంది. ఇంతవరకు ఈ నియోజకవర్గానికి ఇరు పార్టీల్లో మహిళలు పోటీ చేయలేదు. 2005 ఉప ఎన్నికలో పరిటాల సునీత కాంగ్రెస్ నాయకుడు శ్రీరాములపై పోటీ చేసి గెలుపొందింది. ఈ ఏడాది వైసీపీ తరఫున రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ పోటీ చేయబోతున్నట్లు అధిష్టానం ప్రకటించినప్పుడు ఆమె కూడా ఇక్కడ తిష్ట వేసి కార్యకర్తలను కలుపుకొని వెళ్తూ ప్రజలలోకి దూసుకుని వెళుతోంది. తెలుగు దేశం పార్టీ కూడా ఈ ఏడాది జరగబోయే ఎన్నికలకు మహిళ నే పోటీలో నిలబెడితే బాగుంటుందని ఆలోచించినట్లు సమాచారం. తెదేపా మహిళా అభ్యర్థిగా స్థానిక నాయకురాలు మాజీ మంత్రి ఎస్. రామచంద్రారెడ్డి కుమార్తె సవితను పోటీకి దించనున్నారు. ఇప్పటికే ఆమె తెదేపాలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా చురుకైన పాత్ర పోషిస్తుంది.సవిత పై ఉషశ్రీ పోటీకి దించడంతోనే నాన్ లోకల్ ఫీలింగ్ ఎక్కువైంది. సవిత స్థానికంగా ఉంటూ అనేక సేవా కార్యక్రమాలను ప్రజలకు అందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో అటు ప్రజల్లో ఇటు తెలుగు దేశం పార్టీలో ముద్ర వేసుకుంది. రాష్ట్ర కమిటీలో ఉండడం వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆమెకున్న వ్యాపారాలపై వైసీపీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరించడం కేసులు బనాయించడంతో ఆమెకు చంద్రబాబు దగ్గర ఆమె పరిపతిని పెంచి నట్లు కార్యకర్తలు చెబుతుంటారు. ఇక్కడ ఇద్దరు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా ఒకే సామాజిక వర్గం కురుబ కులానికి చెందినవారు కావడం విశేషం.

సవిత కి కలిసొచ్చే అంశాలు...... ఆమె స్థానికంగా ఉండటం. సేవా కార్యక్రమాలు చేయడం. ఆమె తండ్రి మాజీ మంత్రి రామచంద్రారెడ్డి 14 శాఖలకు మంత్రిగా ఉండి ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు ఉన్న కుటుంబం గా పేరు ఉంది. కురుబ కులంలో ఎక్కువ శాతం సవితమ్మ కే ఓటు బ్యాంకు ఉంది.సవితమ్మ ఎక్కువగా సంక్షేమ కార్యక్రమాలు అన్నా క్యాంటీన్,కరోనా సమయంలో ఆహార ధాన్యాల పంపిణీ, తెలుగుదేశం పార్టీలో కుటుంబ యజమాని చనిపోయినప్పుడు వారి కుటుంబాలను దత్తత తీసుకొని పిల్లలను చదివించడం సోమందేపల్లి, గుట్టురు , రొద్దం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు అన్నదానం ముస్లింలకు రంజాన్ తోఫా, పంపిణీ చేస్తూ వరద బాధితులకు ఆహార ధాన్యాల పంపిణీ చేస్తూ తన వంతు సహాయాన్ని చేస్తూ అందరికీ తలలో నాలుక కా మాదిరిగా ప్రజా సేవ చేస్తున్నందున ఆమెతో కార్యకర్తలు నడుస్తూ తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు,ఉషశ్రీ గెలుపు కోసం పార్టీ యొక్క సంక్షేమ కార్యక్రమాలు కలిసి వస్తాయని భావిస్తున్నారు.అలాగే హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి కూడా బోయ సామాజిక వర్గానికి చెందిన వారే కావడం విశేషం. అలాగే తెలుగుదేశానికి పెట్టిన కోటగా ఉన్న ఈ నియోజకవర్గ 1982 తెలుగుదేశం ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ నుంచి 1989 నుంచి 2004 వరకు సానే కుటుంబం ఎమ్మెల్యేగా పనిచేశారు. తర్వాత 2019 నుంచి 2024 వరకు ధర్మవరం నుంచి వచ్చి న శంకర్ నారాయణ మాత్రమే ఎన్నికలలో విజయం సాధించారు. 1983 నుంచి జరిగిన ఎన్నికలలో రెండు దపాలు తప్ప అన్ని ఎన్నికలలోను తెలుగుదేశం పార్టీ గెలుచింది. అలాగే ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఉన్న బీకే పార్థసారథి ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేసే 40 ఏళ్ల రాజకీయ అనుభవజ్ఞుడిగా నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేస్తూ ఉన్నాడు. కానీ రాజకీయ సమీకరణలో భాగంగా ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షులు శంకర్ నారాయణ ను పార్టీ అధిష్టానం ఎంపీగా పోటీ చేయించడంతో ఇక్కడ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథిని కూడా అనంతపురం ఎంపీగా పోటీ చేస్తారని ఇద్దరూ ఒకే సామాజిక వర్గం కావడం పార్టీలు బలాబలాలను వేసుకుంటూ పార్థసారధిని శంకర్ నారాయణ పై పోటీకి నిలపాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయినప్పటికీ 2024 లో జరిగే ఎన్నికలలో పెనుకొండ కోటలో జెండా ఎరు ఎగరవేస్తారని బలబలాలపై ప్రజలు విపరీతమైన చర్చకు దారితీస్తూ ఇంతవరకు పెనుకొండ నియోజకవర్గం లోని వ్యక్తులు అంటే పెనుకొండలో నివాసం ఉన్న వ్యక్తులు ఇంతవరకు ఎమ్మెల్యే కాలేదని అందరూ పల్లెల నుంచి వచ్చిన వారే పట్టణం నుంచి ఎవరు ఎన్నిక కాలేదని ఈ ఏడాది జరగబోయే సాధారణ ఎన్నికలలో పట్టణంలో నివసిస్తూ ఉండేవారికి స్థానికులకు మద్దతు ఉంటుందని అంటున్నారు రాజకీయాలు రసవత్తంగా మారుతాయని పరిశీలకులు అంటున్నారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తగ్గేదేలే

విశాలాంధ్ర-ధర్మవరం : అంగన్వాడీల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలు ఆపమని సిఐటియు శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ. ఎస్.వెంకటేష్ ,అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు అంగన్వాడిలు చేస్తున్న నిరసన సమ్మె కార్యక్రమానికి వారు మద్దతు ఇస్తూ సంఘీభావాన్ని తెలిపారు. వారు మాట్లాడుతూ పట్టణములో కొంతమంది అధికారులు అంగన్వాడీలను భయభ్రాంతులకు గురి చేయడంతో కొంతమంది చేరడం జరిగిందని, ఇది సరైన పద్ధతి కాదని వారు అధికారులని హెచ్చరించారు. అంగన్వాడీలు తమ జాయినింగ్ లెటర్లు వెనక్కి తీసుకొని సమ్మెలోకి రావడం శుభదాయకమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,10,000 మంది కార్యకర్తలు 31 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం వలు దఫాలు చర్చలకు పిలచడం,అవి విఫలం కావడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీల మీద ఇస్మా చట్టాన్ని ఉపయోగించి జీవో నెంబర్2 ను భయభ్రాంతులకు గురిచేయాలని వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం మరింత దారుణమని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలకు తాము ఎల్లప్పుడూ సమస్యలు పరిష్కారమైనంతవరకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ఇంతియాజ్, కోశాధికారి శ్రీదేవి, స్థానిక సిఐటియు అధ్యక్షులు అయూబ్ ఖాన్, కార్యదర్శి ఆదినారాయణ, రైతు సంఘం నాయకులు పెద్దన్న, ఆదినారాయణ, లింగన్న, లక్ష్మీదేవి, అంగన్వాడి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సరస్వతి, చంద్రకళ, నాయకురాలు దీనా, పోతక్క, చింతమ్మ, మాన్చాలని దేవి, భువనేశ్వరి, సరస్వతి పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు ప్రతి ఒక్కరు అందించాలని షిరిడి సాయిబాబా సేవ సమితి అధ్యక్షులు సూర్య ప్రకాష్,కోశాధికారి హేమంత్ కుమార్,సభ్యులు వీరనారాయణ, రామలింగయ్య, సూర్యనారాయణ తెలిపారు.పట్టణంలోని సాయి నగర్ లో వెలసిన సాయి బాబా గుడిలో గురువారం సంక్రాంతి పండు గను దృష్టిలో ఉంచుకొని మహిళలకు ముగ్గుల పోటీలను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగ ను హిందువులందరూ కూడా అత్యంత వైభవంగా నిర్వహించుకుంటారని, మన దేశ సంప్రదాయాలను విదేశీయులు కూడా ఆచరించడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలకు 40 మంది మహిళలు పాల్గొ నగా ఇందులో ప్రథమ బహుమతి కళావతి, ద్వితీయ బహుమతి శ్రావణి, తృతీయ బహుమతి జస్మిత కైవసం చేసుకున్నారు. తదుపరి పాల్గొన్న వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. పోటీలు ఆలయంలో నిర్వహించడం పట్ల మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

రైతు సంక్షేమానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - హిందూపురం : రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, కమతం కాటమయ్య బత్తలపల్లి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా అవకాశమిచ్చిన రాష్ట్ర కమిటీకి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య కు, శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వేమయ్య యాదవ్ కు, జిల్లా రైతు సమస్యల పైన నిరంతరం పోరాడుతూ నాతో పాటు రాష్ట్ర మహాసభలకు వచ్చి, నాకు సహకరించిన శ్రీ సత్య సాయి జిల్లా రైతు సంఘం ఆఫీస్ బేరర్స్, జిల్లా కమిటీ సభ్యులకు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం. శ్రీనివాసులు, కె.వి చలపతి, గోవిందరెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆడదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు గురువారం మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపీడీవో రామారావు,ఎంపీపీ రాధమ్మ,స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ టాస్ ఎగురవేసి వాలీబాల్,కోకో,కబడ్డీ,బ్యాడ్మింటన్,క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ డిసెంబర్ 26 నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 47 రోజుల పాటు జరిగే క్రీడా సంబరంలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ ఆటలు ఉంటాయి గ్రామస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతి దశలోనూ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంతో పాటుగా విజేతలను సర్టిఫికెట్స్, మెమెంటోలు, నగదు పురస్కారాలతో సత్కరించనుంది. క్రీడా చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో 15 సంవత్సరాల వయస్సు పైన ఉన్న ప్రతి ఒక్కరూ ఇందులో పాల్గొనవచ్చు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి అయిదు క్రీడలు- క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేతలకు నగదు బహుమతులు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, పరిపాలన అధికారి నారాయణప్ప, జూనియర్ అసిస్టెంట్ నారాయణ నాయక్, పంచాయతీ కార్యదర్శులు రమేష్,గోవిందప్ప, పీఈటీలు సాయికృష్ణ,ఆజారుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షులుగా రమేష్ నియామకం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని లోక కళ్యాణ ప్రజాసాక్షి సమితి హిందూ ధర్మ రక్షణ కార్యకర్తల మండల అధ్యక్షులుగా పూజారుల రమేష్ ను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు టి.సుబ్బారాయుడు వారి ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణ ప్రజా సాక్షి సమితి హిందూ ధర్మ రక్షణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్డుగురికి శ్రీనివాసరావు, రవికుమార్ పాల్గొన్నారు.

తిప్పే స్వామికే టికెట్ కేటాయించాలి

ప్రజా ప్రతినిధులు నాయకులు అధిష్టానానికి విజ్ఞప్తి

విశాలాంధ్ర-మడకశిర: మడకశిర నియోజకవర్గంలో 2013 నుంచి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూప్రజలు మన్నలు పొందిన ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి 2024 లో టికెట్ కేటాయించాలని ప్రజాప్రతినిధులు నాయకులు పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.గురువారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ కమిటీల సభ్యులతో ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోళ్ల జడ్పీటిసి అనంతరాజు, మండల కన్వీనర్లు రామిరెడ్డి, పుట్టకామప్ప,ఎంపీపీ కవితా సత్యనారాయణ రెడ్డి,ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉషశ్రీ చరణ్ ను గెలిపించండి

మంత్రి భర్త చరణ్ రెడ్డి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-గోరంట్ల: పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం లోని వానవోలు గ్రామ పంచాయతీలో గల కొలింపల్లి, గుంటిపల్లి, వానవోలు తండా,వాన వో లు గ్రామాలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ భర్త చరణ్ రెడ్డి ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,మళ్ళీ ముఖ్య మంత్రిగా వై యస్ జగన్ మోహన్ రెడ్డి నీ ఆశీర్వదించాలని కోరారు,ఆయనతోపాటు స్థానిక నాయకులు సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు,వానవోలు తండా సర్పంచ్ రమణ నాయక్, ఎంపీటీసీ హరి,సింగల్ విండో అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ స్వామి, రాఘవేంద్ర స్వామి, గుంటిపల్లి ,ఈశ్వరయ్య, ఉగ్రంపల్లి శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,గాజుల శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, డీలర్ మల్లికార్జున, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు.

ఆస్తి తగాదాలతో పురుగుల మందు తాగి యువకుడు మృతి

విశాలాంధ్ర - పెనుకొండ : మండల పరిధిలోని ఇస్లాపురము గ్రామనికి చెందిన జి.సతీష్(24)మృతుని తండ్రి సిద్దేష్ బుధవారం తన ఇంటిలో వున్న పురుగుల మందు తీసుకుని ఆత్మహత్య యత్నానికి పాల్పద్దాడు. వెంటనే బాధ్యతుని అనంతపురం ప్రభుత్వ ఆసు పత్రి కి తరలించి గురువారం చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసు పత్రుల్లో చనీపోయినాడు, మృతుని తండ్రి సిద్దేశ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడము అయనది, పిర్యాదు లోని కారణము మృతుడు తండ్రి కి అతని అక్క, చెల్లెలు అయిన రత్నమ్మ, సిద్ధ గంగమ్మకు వారి తండ్రి అయన రేవన్న అస్థి పంపాకల విషయం లో గొడవ ఉన్నది,ఈ విషయం పై పిర్యాది అయిన సిద్దేష తన అక్క, చెల్లెలు తో గొడవ పడగా, ఆవిషయం పై సతీష్ కి ఫోన్ చేసి మాట్లాడినాడు, వెంటనే సతీష్ తన తండ్రి తో ఫోన్‌లో మాట్లాడగా,తండ్రి తన కొడుకుతో నీవు వుండు రా అని చెప్పి ఫోన్ కట్ చేయగ,దానికి సతీష్ మనస్థాపంతో ఇస్లాపురంలోని తన ఇంటికి వచ్చి ఇంటిలో వున్న పురుగుల మందు తాగి ఆత్మ హత్య యత్నం చేసుకొని, చనీపోయినాడు, పై తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేసి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పచెప్పారు.

వడ్డే ఓబన్న ఆశయాలకు అందరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - ధర్మవరం : వడ్డే ఓబన్న ఆశయాలకు అందరూ కృషి చేయాలని వడ్డెర కులస్తులు పల్లపు రవీంద్ర ,పల్లపు శివశంకర్, పెద్దన్న, తోపుదుర్తి వెంకటరాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వడ్డే ఓపన్న 217వ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ సర్కిల్లో వడ్డే ఓపన్న చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం వడ్డే కులస్తులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలకు తెగించి దేశం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని తెలిపారు. బ్రిటీష్ పాలకుల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన వ్యక్తి నియమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే కులస్తులు రాజేష్ కొత్తపేట మారుతి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు విజయవంతం చేయండి

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర - ధర్మవరం : జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ సంక్రా ంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి ఆలయం సమీ పన నూతనంగా నిర్మిస్తున్న జనసేన పార్టీ కార్యాలయ ఆవరణలో ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే మహిళలు ముగ్గుపొండి, రంగులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ముగ్గులు మంచి ప్రతిభ ఘనపరిచి విజేత లేని వారికి నగదు బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5,106, ద్వితీయ బహుమతి రూ.2,016 చొప్పున ఇద్దరికీ, తృతీయ బహుమతికి రూ.1,016 చొప్పున 6మందికి నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల మహిళలు సద్వినియోగం చేసుకొని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు.

తాగునీటి ప్లాంట్ మరమ్మత్తు కోసం విరాళం

విశాలాంధ్ర-గుడిబండ: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో విద్యార్థుల కోసం తాగునీటి ప్లాంట్ ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజులుగా తాగునీటి వాటర్ ప్లాంట్ చెడిపోవడంతో ఈ విషయాన్ని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది స్థానిక సర్పంచ్ కరుణాకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ 20వేల రూపాయలను విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది స్థానిక సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12,జనవరి 2024

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర -కొత్తచెరువు:ఖరీఫ్లో పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారము పంటల బీమా అందించి ఆదుకోవాలని మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు కోరారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ గాయత్రి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవపురం సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో రైతులు సాగు చేసిన పంటలు వర్షాలు లేకపోవడంతో తీవ్రస్థాయిలో రైతులు నష్టపోయారని,ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించింది. అయితే పంట సాగు చేసిన రైతులకు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని, సాగు చేయని రైతులకు చెల్లించమని,చెప్తున్నదని దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. తక్షణమే పరిగణంలోకి తీసుకొని అన్ని మండలాలను కరువు మండలాలు ప్రకటించి రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని కోరారు. కొత్తచెరువు టు ఎంపీటీసీ రఫీ ,మాట్లాడుతూ పెనుగొండ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాల ముందర షాపులు నిర్వహిస్తున్నారని, వారి నుండి 8 వేల నుండి 12 వేల రూపాయల వరకు బాడుగలు పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో సంవత్సరానికి వసూలు చేస్తున్నారని, అయితే ఆ నిధులు పాఠశాల అభివృద్ధికి గానీ మరేమిటికి ఉపయోగియ్యలేదని, వాటిని దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు.బాలుర ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ కూలి పోయి ఏడాది అవుతున్నా కూడా వాటి పనులను ఇప్పటికీ నిర్వహించలేదు అన్నారు. తక్షణమే నిధులు మంజూరు చేసి వాటి పనులను పూర్తి చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ కిష్టప్ప మాట్లాడుతూ మండలములో 40 వేల జనాభా ఉన్నదని, ఇక్కడ ఒక పిహెచ్ సి కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు.ఇక్కడ పనిచేస్తున్న వైద్య సిబ్బందిని కూడా బుక్కుట్నం పిహెచ్సి కింద పని చేస్తున్నామన్నారు తక్షణమే ప్రజాప్రతినిధులు స్పందించి ఈ మండలంలో పి హెచ్ సి ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఎంఈఓ రెడ్డప్ప, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తున్నది అన్నారు ఎనిమిదవ తరగతి చదివే విద్యార్థులకు టాపులు అందించి టీవీల ద్వారా విద్యను బోధిస్తున్నామన్నారు విద్యార్థులకు సకాలంలోనే అమ్మఒడి విద్యా దీవెన వసతి దీవెన అందించడం జరుగుతుందన్నారు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బారాన్ సాహెబ్ ,ఏవో నటరాజు ,ఏపీవో నాగిరెడ్డి ,పిఆర్ జె ఈ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ జె ఈ ఓబులేసు, సర్పంచులు అలివేలమ్మ ,ఇందిరమ్మ, గీతా బాయ్ ,రత్నమ్మ , వైస్ ఎంపీపీలు గంగరాజు, సరళ ,జడ్పిటిసి గంగాదేవి ,తదితరులు పాల్గొన్నారు.

బీసీల ద్రోహి జగన్

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణ కేంద్రంలోని తెదేపా కార్యాలయం నందు గురువారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ బీసీ యువత భవిష్యత్తు ను నిర్వీర్యం చేస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వం.నా బీసీ,నాఎస్సి,నా ఎస్టీ ,నా మైనారిటీ లాంటి మోసపూరిత మాటలు తప్ప వారికీ చేసింది శూన్యం గత తెలుగుదేశం హయం లో టీటీడీ చైర్మన్ లుగా బీసీ లు ,ఇపుడు తన సామాజిక వర్గానికి చెందిన సుబ్బా రెడ్డి ,కరుణాకర్ రెడ్డి నియమించారు.అన్ని యూనివర్సిటీ లలో వైస్ ఛాన్సలర్ లుగా బీసీ లు ,నేడు తన సామాజిక వర్గం తో నింపేసాడు.బీసీ కార్పొరేషన్ చైర్మన్ లకు నిధులు లేవు ,విధులు లేవు .సామాజిక శ్రేయస్సు పేరిట జగన్ రెడ్డి బీసీల భవిష్యత్తు,ఆత్మగౌరవం ఉనికే లేకుండా చేస్తున్నాడు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన మొదలు పెట్టినప్పటి నుంచి బీసీ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరుగతోందన్నారు. పథకాలు ద్వారా డబ్బులు అందజేస్తామని జగన్ రెడ్డి చెబుతుండగా, సీఎం చెబుతున్నదానికి భిన్నంగా ప్రజల ఖాతాలు ఖాళీ అవుతున్నాయని. బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం ల్లేదని రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నాభిన్నం అయ్యాయని సరైన నాయకత్వం లేకపోవడంతో రాష్ట్రంలోని వ్యవస్థలన్నీ అస్తవ్యస్తంగా ఉన్నాయని వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర లెప్రసీ జెడి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్టేట్ లెప్రోసి జాయింట్ డైరెక్టర్ డా ఎల్.దేవసాగర్,మరియు జిల్లా లెప్రసి ఆఫీసర్ డా అనుపమ జేమ్స్ ,డాక్టర్ గంగాధర్ రెడ్డి జిల్లాలో జరుగుతున్నా (ఎల్ సి డి సి)లెప్రోసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ ప్రోగ్రాం ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుష్టువ్యాధి కి సంబందించిన రికార్డ్స్ ను, పేషంట్స్ వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ము డాక్టర్ డా శ్రావణి ని అడిగి తెలుసుకున్నారు. యల్ సి డి సి ప్రోగ్రాం ఆక్షన్ ప్లాన్ ప్రకారము కార్యక్రమం ఎలా జరుగుచున్నది అడిగి తెలుసు కున్నరు. ఈ కార్యక్రమము క్రింద అనుమానముగా గుర్తించిన కుష్ఠు కుష్ఠు కేసుల వివరాలను తెలుసుకొన్నారు. అలాగే అశాల ద్వారా ప్రతి రోజూ సర్వే చేసిన రిపోర్ట్స్ ను, ప్రతి రోజూ పి హెచ్ సి ద్వారా జిల్లా కు పంపే దిన రిపోర్ట్స్ ను పరిశీలించారు. ఫీల్డ్ లో జరిగే ఆశాల ద్వారా జరిగే యల్ సి డి సి సర్వే ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పి యం ఓ నాగన్న, సూపరవైజర్ లు నరసింహ, అరుణ ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర -యాడికి: యాడికి మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ సమీపంలో గాంధీ విగ్రహం వద్ద వడ్డే ఓబన్న సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఎస్ఐ వెంకటేష్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న సేవా సంఘం గౌరవాధ్యక్షులు మక్కల వెంకటరమణ, అధ్యక్షులు మక్కల చిన్న అంజనేయులు, ఉపాధ్యక్షులు మంజుల నాగార్జున, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,కోశాధికారి వెంకటరాముడు,సలహా దారులు దేరంగుల శివశంకర్,దేరంగులవెంకట్రాముడు,మక్కల రామాంజనేయులు, పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర -ఉరవకొండ: ఒడ్డెర కుల ఆరాధ్యదైవం ఒడ్డె ఓబన్న జయంతిని ఉరవకొండ వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం వడ్డెర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో ఒడ్డె ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశాడని గుర్తు చేశారు.కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం నాయకులు బుదగ్గవి భీమేష్, గంగాధర్, వీరన్న,హంపయ్య మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర - ఆత్మకూరు : వడ్డెర్ల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు, తెల్ల దొరలతో ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న జయంతిని మంగళవారం ఆత్మకూరు టీడీపీ మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు రాజా రమేష్,తెలుగు యువత మండల అధ్యక్షులు అంకె ఆనంద్, తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర -యాడికి: మండల కేంద్రం లోని, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గురువారం కీ"శే" బత్తుల దేవ కుమార్, సరోజ మనవరాలు జెస్సికా ఏంజెల్ మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ఆగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం చేసినట్లు ఆశ్రమ వ్యవస్థాపకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాదు ఆశ్రమంలోని వృద్ధులు జెస్సికా ఏంజెల్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో జెస్సికా తల్లిదండ్రులు పండు దీపికా పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్య సేవలు

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ఇంటి వద్దకి

వైద్య సేవలు అందిస్తున్నామని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి గీత భార్గవి అన్నారు గురువారం మండలంలోని గొనేహాల్ గ్రామంలో " ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం" డాక్టర్ గీత భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.నేటి సమాజంలో ప్రజలు ఎక్కువగా బిపి, సుగరు,ప్రాథమి కంగా గుర్తించలేక పక్షవాతం,గుండెజబ్బులకు,గురి అవుతున్నారని ,ఆర్థికం గా ,ఆరోగ్య పరంగా, నష్టపోతున్నారని గుర్తించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిందని,ఇంటివద్దనే ప్రజలకు బిపి షుగర్,కామెర్లు, గుర్తించి వైద్యం అందించడం జరుగుతుంది. బీడీ, సిగరెట్, పాన్, గుట్కా త్రాగరాధని,మత్తు పానీయాలు,ఆల్క హాల్ త్రాగరాదని ,పోస్తికాహారం తినాలని,కొద్దిపాటి శారీరక శ్రమ నడక,చేయాలని క్రమపద్ధ తిలో మందులు తినాలని,గర్భవతులు, బాలింతలు, 40సం " పైబడినవారు ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ,తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎజుకెటర్ భారతి ,సూపర్వైజర్ ఉమాదేవి, ఆరోగ్య కార్యకర్త వెంకట రమణ, సి ఎచ్ ఓ ,గౌతమి,అశాలు ,సరళ,లావణ్య ,శకుంతల పాల్గొన్నారు.

వేమన జయంతిని అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : వేమన జయంతిని జనవరి19 వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విశ్రాంత వైస్ ఛాన్సలర్, వేమన ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి, ఫౌండేషన్ కార్యదర్శి, కేంద్రసాహిత్య అకాడమీ యువపురస్కార గ్రహీత డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డిలు గురువారం నాడు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లాగా వేమన జయంతిని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమంగా కొనసాగించాలని కోరారు. వేమన ఫౌండేషన్ వంద పాఠశాలలో నిర్వహిస్తున్న పద్యపోటీల కార్యక్రమం జయప్రదం చేయాలని గోడపత్రాలు, వేమన చిత్రపటాలను విడుదల చేసారు. ఎంపిక చేసిన వంద పాఠశాలలకు ప్రశంసాపత్రాలు, వేమన పుస్తకాలు, పథకాలు, వేమ చిత్రపటం పంపుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా వేమన స్మృతి కేంద్రమైన కటారుపల్లి గ్రామంలో సౌకర్యాలు అభివృద్ధి చేయాలని, వేమన పరిశోధన పీఠం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్.కె.యు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శంకర్ నాయక్, రవీంద్ర రాజు, ఫౌండేషన్ సభ్యులు కృష్ణారెడ్డి, లోకన్న, నాగశేషారెడ్డి, రామ్మోహన్, నరసింహారెడ్డి, కవులు ఎ. నాగేంద్ర, పూజారి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్య శాఖ నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం

విశాలాంధ్ర -అనంతపురం వైద్యం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అదికారి. డా ఈ బి దేవి అధ్యక్షతన జిల్లా నందు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల యందు వుండు హెల్త్ మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ నోడల్ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నందు ప్రతి నెల కనీసం పది కాన్పులు చేయాలనీ. ప్రతి గర్భిణీ ని కాన్పుకోసం పై ఆసుపత్రులకు పంపడం వల్ల ఆసుపత్రులలో వసతుల తో పాటు మరిన్ని ఇబ్బందులు వస్తావని కేవలం హై రిస్క్ గర్భిణీ స్త్రీ లను మాత్రం పై ఆసుపత్రులకు పంపాలని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 కాంపులకు వైద్య సేవలు అవసర మైన ప్రజలను పంపాలని కోరారు ,అలాగే రెఫరల్ కేసు లకు మెరుగయినా చికిత్సలు పొందేలా చూడాలని, కంటి వైద్యానికి సంబంధించి అవసరమైన వారికీ కాటరాక్టు చికిత్సలు అందించాలని కోరారు రీప్రోడెక్టివ్ చైల్డ్ హెల్త్ పోర్టల్ నందు గర్భవతుల మరియు పిల్లల యొక్క వైద్య సేవ వివరాలను ఎప్పటి కప్పుడు పొందపరచాలని , మదర్ అండ్ చైల్డ్ కు సంబందించిన వైద్య సేవల వివరాలు కూడా యం సి పి కార్డు నందు పొందుపరచాలని ఆదేశించారు .జనన మరణ నమోదు గురించి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ డా రవిశంకర్ ,గణాంక అధికారి మారుతీ ప్రసాద్ ,ఉప గణాంక అధికారి గోవింద గౌడ్ ,అసిస్టెంట్ గణాంక అధికారి లక్ష్మినరసమ్మ. మొదలగు వారు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు

విశాలాంధ్ర -ఉరవకొండ: ఉరవకొండలో బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో అమృతరాజు తెలిపారు. గురువారం ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి ,ప్రిన్సిపాల్ సునీత, విద్యుత్ మరియు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పాఠశాలను సందర్శించారు. అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులయెక్క విద్య, ఆరోగ్యాలను దృష్టిలోఉంచుకొని వారు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండడానికి హాస్టల్లో డ్రైనేజీ,విద్యుత్,తదితర మౌలిక వసతుల, కల్పనకు నాడు, నేడు, మరియు ఎంపీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం సంక్రాంతి సెలవులు కావడం వల్ల ఈ సెలవుల దినాల్లో మౌలిక వసతులకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారి సూచించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ గురుమూర్తి, ఇంజనీరింగ్ అధికారి హేమలత, పాఠశాలపేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్,మెంబర్ గుర్రం రామాంజనేయులు, హాస్టల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి సాగనంపుదాం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్

విశాలాంధ్ర - పామిడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెంకట శివుడు యాదవ్ పేర్కొన్నారు.గుంతకల్లునియోజకవర్గం,పామిడి మండలం,గజరాంపల్లి, పొగరురు గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతు సూపర్ సిక్స్ పతకాలు వివరించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్ల పాలనలో దోపిడీ అక్రమాలు అవినీతి దౌర్జన్యాలు కనిపిస్తున్నాయి తప్ప అభివృద్ధి పూర్తిగా శూన్యంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసలి రెడ్డి, మారుతి ప్రసాద్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి, రామలింగారెడ్డి,పరశురాం, శ్రీధర్,శివ,లింగప్ప, రామాంజనేయులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర -ఉరవకొండ: ఈనెల 19వ తేదీన విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా 125 అడుగులు ఎత్తైన బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి వేలాదిగా బడుగు బలహీన వర్గాల ప్రజలు తరలి రావాలని వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ జెడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, ఉరవకొండ ఎంపీపీ నరసింహులు, బసవరాజు పేర్కొన్నారు .అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బడుగు బలహీన వర్గాలపై అత్యంత గౌరవము,ప్రేమ ఉన్నాయని దేశంలో ఎక్కడ లేని విధంగా పేద బడుగు బలహీన వర్గాలకు అత్యధిక శాతం సంక్షేమ పథకాలను అందించి వారి యొక్క గౌరవాన్ని పెంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు సుంకన్న, హనుమప్ప, విశ్రాంతి ఉద్యోగి ఎర్రి స్వామి,పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

విశాలాంధ్ర -కొత్తచెరువు: కొత్త చెరువులోనే పుట్టపర్తి రోడ్డు నందు స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం మండల వడ్డెర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాదిమంది వడ్డెర్ల ఆధ్వర్యంలో నే పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలికి చేరుకొని భారీ బాణ సంచారాలు కాల్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విగ్రహానికి పూజలు నిర్వహించి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల్లె తిప్పేస్వామి, పుట్టపర్తి ఎమ్మెల్యే తండ్రి వెంకట్రామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల కుంట అంజనప్ప, డిఎస్పి వేణుగోపాల్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీరు విచ్చేశారు. ఆయన విగ్రహానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన సైరా నరసింహారెడ్డి కి సర్వ సైన్యాధ్యక్షునిగా ఉండి బ్రిటిష్ వారిని ఎదిరించి తరిమి కొట్టారన్నారు. ఆయన ప్రాణాలకు తెగించి పోరాటాలు నిర్వహించారన్నారు. అలాంటి మహనీయుని నేటితరం వారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది ఇలాంటివారు బ్రిటిష్ వారిని ఎదురించి ప్రాణాలు కోల్పోయారు. అతి తక్కువ వయసులోనే ఆయన బ్రిటిష్ వారి చేతిలో మరణించారు అన్నారు. ఇలాంటి వారిని గుర్తించుకోవడం అభినందించిన విషయం అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు , వైసీపీ మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి ,మల్లెల జయరాం, నాయకులు ఒలిపి శ్రీనివాసులు, ఆలకుంట శ్రీనివాసులు ,నారాయణ, భాస్కర ,శంకర ,వెంకట్ రాముడు, వడ్డే పాపన్న ,పెద్దన్న ,పూజారి పెద్దన్న ,బళ్లారి బాబు ,సోమశేఖర్ రెడ్డి, షాజహాన్ ,దాల్మిన్ సూరి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కుటుంబ సభ్యుడి మృతికి నివాళి

విశాలాంధ్ర - పెనుకొండ : మండల పరిధిలోని గుట్టురు గ్రామానికి చెందిన తెదేపా కుటుంబ సభ్యుడు చిన్న పేట నాగరాజు గురువారం ఉదయం బైక్ లో వెళ్తూ ఒక మంచు కారణంగా ముందర వెళుతున్న ఇసుక ఎద్దుల బండిని ఢీకొనగా ప్రమాదవశాత్తు అక్కడికక్కడే చనిపోయారు. ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని రాగా అక్కడికి వెళ్లి భౌతిక కాయనికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర -పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తొలితరం స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత వారి కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే వడ్డెర సంఘం నాయకులు ఆర్డీవో కార్యాలయం ఎదురుగా ఎదుట వడ్డే ఓబన్న చిత్రపటాన్ని ఉంచి ఓబన్న దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వడ్డెర సంఘనాయకులు ఆయన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

గుడిబండలో సామాజిక సమతా సంకల్పం

విశాలాంధ్ర -గుడిబండ: మండల కేంద్రంలోని సామాజిక సమంతా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్, జడ్పిటిసి భూతరాజు ల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనజశశిధర్,మండల ఈఓఆర్డి నాగరాజు నాయక్, దళిత నాయకుడు మోపురగుడ్డు లింగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది గిరి,రాజేంద్ర, జూనియర్ అసిస్టెంట్ యోగానంద,వీఆర్ఏ నరసింహమూర్తి, పెట్రోల్ బంక్ తిప్పేస్వామి తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

విశాలాంధ్ర -అమడగూరు: మండల కేంద్రంలోని వడ్డెర కార్యాలయం నందు గురువారం అమడగూరు వడ్డెర మండలాధ్యక్షుడు వలిపి కిష్టప్ప అధ్యక్షతన స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 217వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వడ్డెర అధ్యక్షుడు మల్లెల జయరాం, డాక్టర్ గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వడ్డెర నాయకులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ ఓబన్న 1816 జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారని, ఆయన సంచార జాతికి చెందిన, వడ్డెర కులానికి చెందిన వారన్నారు. వడ్డే ఓబన్న జయంతిని ముఖ్యమైన రోజుగా ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కృష్ణారెడ్డి, గాయత్రి, మండలం వడ్డేర్లు, తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న స్ఫూర్తి అమోఘం

జిల్లా అధ్యక్షులు మల్లెల జయరామ్

విశాలాంధ్ర -ఓబుళదేవరచెరువు: స్వాతంత్ర్య సమరయోధుడు, శత్రుసైన్యం పై అలుపెరగని, సైన్యాధిపతి వడ్డే ఓబన్న స్ఫూర్తి అమోఘమని వడ్డేర్ల సంఘం అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లెల జయరామ్ కొనియాడారు. మండల కేంద్రంలోని వడ్డెర్ల సంఘం కార్యాలయంలో గురువారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లెల జయరామ్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఉత్సాహంగా కేక్ కట్ చేసారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు మల్లెల జయరామ్ మాట్లాడుతూ... వడ్డే ఓబన్న బ్రిటిష్ సైన్యంపై వీరోచితంగా పోరాడి ఎంతో ఘన కీర్తిని పొందాలన్నారు. ఆయన స్ఫూర్తితోనే వడ్డెర్ల అభ్యున్నతి, సంక్షేమం కోసం వడ్డేర్లు నేడు చట్టసభలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వడ్డెర్ల సంఘం అభ్యర్థిని వడ్డేర్లు అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పల్లపు జయచంద్ర మోహన్,మండలఅధ్యక్షులు డాక్టర్ కిష్టప్ప, పుట్టపర్తి నియోజకవర్గం అధ్యక్షులు కొలిమిరాళ్లపల్లి సుధాకర, జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, నల్లగుట్లపల్లి ఆంజనేయులు, కె.వి రమణ, కొత్తపల్లి రమణ, శంకరప్ప, గ్రామ కమిటీ మహేష్,వెంకటేష్, అక్కులప్ప,శ్రీరాములు,నాగరాజు,మస్తానమ్మ, క్రిష్ణవేణమ్మ, రమణమ్మ, రామక్రిష్ణమ్మ,శివమ్మ, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి కాంగ్రెస్ లోకి చేరిక

విశాలాంధ్ర - అమడగూరు : మండల పరిధిలోని ఎ.కొత్తపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరి, పుట్టపర్తి నియోజకవర్గ బాధ్యతలను చేపట్టనున్నట్లు తెలిపారు.ఆయన గతంలో వై. ఎస్ ఆర్ సి పి. యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ ఇటీవలే పదవికి,పార్టీకీ రాజీనామా చేశారు. బుధవారం విజయవాడలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎపి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మానిక్కం టాగూర్,సిడబ్ల్యూసీ మెంబర్ రఘువీరా రెడ్డి , ఎపి పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు లను కలిశారు.ఈ మేరకు పార్టీ పెద్దలు మధుసూదన్ రెడ్డి కి పుట్టపర్తి నియోజకవర్గ భాధ్యతలు అప్పజెప్పే యోచనలో ఉన్నట్లు ఉన్నట్లు తెలియజేశారు. అమడగూరు మండలం లో వై.ఎస్. ఆర్ సి పి. ని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేసిన ఆయన జాతీయ పార్టీ కాంగ్రెస్ పై ఉన్న మక్కువతో పార్టీని వీడానన్నారు.త్వరలోనే ఆయన సి డ బ్ల్యు సి మెంబర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి సమక్షం లో పార్టీ కండువా కప్పు కప్పుకుంటానన్నారు. ఆయన ఇటీవలే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి తనయ వై ఎస్ షర్మిల ను ఇడుపులపాయ లో కలిసి పూల బొక్కెలను అందజేసి కృతజ్ఞతలను తెలియజేశానన్నారు.

14న ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర -పుట్టపర్తి: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఈనెల 14వ తేదీ ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ లో పేర్కొన్నారు. గురువారం సాయి ఆరామంలో వారు విలేకరులతో మాట్లాడుత సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా 14వ తేదీ ఉదయం 10:00 నుండి 2:00 వరకు దుర్గమ్మ గుడి దగ్గర ముగ్గుల పోటీలు పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. హిందూ సాంప్రదాయ ప్రకారం సంక్రాంతి పండుగ స్వచ్ఛమైన తెలుగుదనాన్ని తెలిపే పండుగ సంక్రాంతి అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా కుట్టు మిషన్, రెండవ బహుమతి గ్యాస్ స్టవ్, మూడవ బహుమతి మిక్సీ అందజేయడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి ఆకర్షనీయమైన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు పవన్ కళ్యాణ్,అల్లాడి జయరాం, నారాయణస్వామి,చెన్నప్ప, నాగరాజు,రమణ, బాలకృష్ణ రాము, పాల్గొన్నారు.

దండు శ్రీనివాసులుకు ఘన సన్మానం

విశాలాంధ్ర -శింగనమల : టీడీపీ శింగనమల నియోజకవర్గం ఆర్టిఎస్ కోఆర్డినేటర్గా మదమంచి శ్రీధర్ను నియమించుటకు కృషి చేసినటువంటి నాయకులు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు, అనంతరం మదమంచి శ్రీధర్ మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని మద మంచి శ్రీధర్ తెలియజేశారు,ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రామాంజి,తదితరులు పాల్గొన్నారు.